# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 21, మే 2023 8 పేజీలు


## మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



పనులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

*సిర్పూర్(టి), ప్రభాతవార్త*

మన ఊరు మనబడి పథకం ద్వారా మంజూరైన పనులను త్వరగా పూర్తిచేయాలని కుమ్రం భీం జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం సిర్పూర్ (టి) మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ నందు మన ఊరు మన బడి పనులను ఆకస్మీకంగా పరిశీలించారు.

## చింత కర్ర వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి

2 లో..



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*జైనూర్, ప్రభాతవార్త :*

మండలంలోని చింత కర్ర వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కుమ్రం భీం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆయన శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి వంతెన నిర్మాణ పనులు పరిశీలించారు అసంపూర్తిగా ఉన్న పనుల వివరాలపై పంచాయతీ రాజ్ ఏఈ అడె ధర్మేంద ర్‌తో అడిగి తెలుసు కున్నారు.



2 లో..

## జిల్లాలో పాడిపరిశ్రమ, పెరటికోళ్ల, చేపల పెంపకం వ్యూహాత్మకంగా.... చేపట్టాలి

సేంద్రియ పద్దతుల్లో కూరగాయలు సాగుచేయాలి

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

జిల్లాలో పాడిపరిశ్రమ, పెరటికోళ్లు, చేపల పెంపకంను వ్యూహాత్మకంగా చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో, జిల్లా పర్యటనకు వచ్చిన స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, స్త్రీనిధి డిజిఎం వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవో విజయలక్ష్మిలతో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి స్త్రీనిధి రుణాల విధి విధానాలపై సమీక్షించారు. అ సదంర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతీ జీవనోపాధి రీతులను జిల్లాలో లబ్ధిదారులకు అందేలా ప్రతీశాఖ కృషిచేయాలని అన్నారు. సేంద్రియ పద్దతుల్లో కూరగాయలు,తృణధాన్యాల పెంపకం చేపట్టాలని సూచించారు.

2 లో..

## సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

2 లో..



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, బాక్సింగ్, బ్యాడ్మింటెన్ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

2లో...

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను.... వేగవంతం చేయాలి

... జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంఅన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, ఐకేపి, మార్క్‌ఫెడ్, ఓఎం ట్రాన్స్‌పోర్ట్ యజమానులతో ధాన్యం కొను గోలు, రైస్ మిల్లులకు తరలింపు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

## గ్రంథాలయాల్లోనే విజ్ఞానం పెంపొందించుకోవచ్చు



- ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలైన ఎన్‌జీవోస్ సహకారంతో వినయ్‌గంగుల ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.

# జిల్లాలో పాడిపరిశ్రమ, పెరటికోళ్ల, చేపలపెంపకం వ్యూహాత్మకంగా చేపట్టాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో పాడిపరిశ్రమ, పెరటికోళ్లు, చేపల పెంపకంను వ్యూహాత్మకంగా చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో, జిల్లా పర్యటనకు వచ్చిన స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, స్త్రీనిధి డిజిఎం వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవో విజయలక్ష్మిలతో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి స్త్రీనిధి రుణాల విధి విధానాలపై సమీక్షించారు. అ సదంర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతీ జీవనోపాధి రీతులను జిల్లాలో లబ్ధిదారులకు అందేలా ప్రతీశాఖ కృషిచేయాలని అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు,తృణధాన్యాల పెంపకం చేపట్టాలని సూచించారకు. జిల్లాలో స్త్రీనిధి రుణాల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, స్త్రీనిధి ఎండి పేర్కొన్నారు. సౌరశక్తి గొర్రెల పెంపకం లాంటివి విరివిగా చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆశయాల మేరకు పాడి పెంపకం పట్ల ఏపీఎంలు కృషి చేయాలన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో లవణ మిశ్రమ కేంద్రం, పాల ప్యాకింగ్ కేంద్రం, దూడల పెంపకం చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలలో కేటాయించిన ప్రత్యేక పథకాలలో 500 పాడి పరిశ్రమ యూనిట్లు, 30 గొర్రెల యూనిట్లు, 600 పెరటి పౌల్ట్రీ యూనిట్లు, విద్యుత్ ఆటోలు 30 యూనిట్లు, కూరగాయల సాగు 20 యూనిట్లు, ఎలక్ట్రిక్ టూ వీలర్ 45 యూనిట్లు, జనరిక్ మెడికల్ స్టోర్‌లు 3 యూనిట్లు, హౌసింగ్ రిపేర్‌లు 30 యూనిట్లు, సోలార్ పవర్ యూనిట్లు 2కెడబ్లు/ 3కెడబ్లు 350 యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో పశుసంవర్ధకశాఖ ఐడిఎం, పరిశ్రమల శాఖ జిఎం, విజయ డైరీ డిడి, డిఆర్‌డివో, ఆర్‌ఎం సరిత, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు, ఏపి ఎంలు, స్త్రీనిధి జోనల్ మేనేజర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# చింత కర్ర వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి

జైనూర్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** మండలంలోని చింత కర్ర వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కుమ్రం భీం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆయన శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి వంతెన నిర్మాణ పనులు పరిశీలించారు అసంపూర్తిగా ఉన్న పనుల వివరాలపై పంచాయతీరాజ్ ఏఈ అడె ధర్మేందర్‌తో అడిగి తెలుసుకున్నారు. మధ్యలో వంతెన నిర్మాణ పనులు ఆగిపోవడానికి కారణమేమిటి అని అడగగా కాంట్రాక్టర్లు బిల్లులు రాక పనులు మధ్యలో అగాయాన్ని వంతెన స్లాబ్ ఒక బిట్టు పడితే వాగుపై వంతెన స్లాబు పూర్తవుతుందని పంచాయతీరాజ్ ధర్మేందర్ కలెక్టర్లు వివరించారు. వంతెన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదే శించారు. కాంట్రాక్టర్ బల్లు విషయంలో పరిశీలిస్తామని తీసు కుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. చింత కర్ర గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడగా ప్రజలు పలు సమస్యలతో పాటు ప్రధానంగా వాగుపై వంతెన పూర్తి చేయించాలని, బీటిరోడ్డు మంజూరై నెలలు గడుస్తున్న రోడ్డు పనులు ప్రారంభం కావడం లేదని అటవీ అధికారుల అనుమతి లేనందున పనులు ప్రారంభంలో జాప్యం జరుగుతుందని ప్రజలు నాయకులు కలెక్టర్లకు వివరించారు. రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా అటవీశాఖ అను మతులు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ కోమని, పంచాయతీ ఏఈఈ అడే ధర్మేందర్, ఎంపీడీఓ ప్రభుదయ, తహ సీల్దార్ షమీర్ హైమద్ ఖాన్, పంచాయతీ కార్య దర్శి హరిచంద్, టీఆర్ఎస్ నాయకులు జాదవ్ దేవిదాస్, రాథోడ్ రావూజి, పవార్ మధునాయక్, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంఅన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, ఐకేపి, మార్క్‌ఫెడ్, ఓఎం ట్రాన్స్పోర్ట్ యజమానులతో ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులకు తరలింపు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైతు మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, గన్నీ సంచులు , టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైస్‌మిల్లులలో ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకునే విధంగా అధికారులు రైసుల మిల్లుల యజమానుల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన వీఆర్ఏలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



విఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేయటం,వారిని వివిధ ప్రభుత్వ విభాగాల్లో సర్దుబాటు చేయడం గురించి రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం పట్ల జగిత్యాల నియోజకవర్గ విఆర్‌ఏలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంత ఆలస్యం అయినా ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యోగుల పక్షాన ఉంటారని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తెలంగాణలో అమలు చేస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ,మౌలిక వసతుల కల్పన చేస్తున్నారని పార్కు వైకుంఠదామం, కంపోస్టు షెడ్డు ఇల్లా అనేక కార్యక్రమాలు గ్రామాల్లో అమలు చేస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామానికి అభివృద్ధి,సంక్షేమంలో కోట్లలో నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో విద్య వ్యవస్థ అణచివేతకు గురైంది అని,నేడు ప్రభుత్వ పాఠ శాలలో, గురుకుల పాఠ శాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసి యేషన్ అధ్యక్షులు వకీల్, జగిత్యాల మండల విఆర్‌ఏల అధ్యక్షులు శంకర్, మంచాల మహేష్, సుధా కర్, వెంకట్ రాజం, గంగ నర్సయ్య, రజాక్, గంగాధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, బాక్సింగ్, బ్యాడ్మింటెన్ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, హాకీ (16 మంది పురుష సభ్యుల బృందం), అర్చరీ, వెయిట్ లిఫ్టింగ్ (పురుషులకు మాత్రమే), టేబుల్ టెన్నిస్ పోటీలలో ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలలో ఆకస్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 22న రిజిస్ట్రేషన్ చేసుకొని ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు జరిగే జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో భాగంగా అథ్లెటిక్స్,వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్ పోటీలు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్ పోటీలు గోలేటి సింగరేణి స్టేడియంలో పుట్బాల్ పోటీలు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో, బాక్సింగ్ పోటీలు కాగజ్‌నగర్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు తమ వివరాలను నమోదు చేసుకొని పోటీలలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు జిల్లా క్రీడల యువజన శాఖ కార్యాలయంలో 8008090626 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# గ్రంథాలయాల్లోనే విజ్ఞానం పెంపొందించుకోవచ్చు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :**నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలైన ఎన్‌జీవోస్ సహకారంతో వినయ్‌గంగుల ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయినా తొడుక్కోగాని ఒక మంచి పుస్తకం కనుక్కో అన్న కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని వివరించారు. గ్రంథాలయాలు విద్యార్థులకు చాలా ఉపయోగ పడుతాయన్నారు. గ్రంథాలయాల వల్ల విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ రోజుల్లో గ్రంథాలయానికి వచ్చే పిల్లలు చాలా తక్కువగా ఉన్నారన్నారు. ఈ రోజుల్లో పిల్లలందరూ మొబైల్ ఫోన్‌లకి అలవాటు పడిపోయారన్నారు. ఇంటర్నెట్‌ను వేరేవాటికి ఉపయోగించుకుంటున్నారన్నారు. గ్రంథాలయాల్లోకి వచ్చేవారు చాలా తక్కువగా ఉన్నందున విద్యార్థులకోసం గ్రంథాలయాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో రవీంధర్‌రెడ్డి, ఎంఈవో ముత్యం, ప్రధానోపాధ్యాయులు ఎల్లన్న, సర్పంచ్ బోజబాయి, ఉప సర్పంచ్ కిష్టయ్య, వినయ్ గంగుల, స్పెషల్ వర్కర్ విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

సిర్పూర్(టి), ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :**మన ఊరు మనబడి పథకం ద్వారా మంజూరైన పనులను త్వరగా పూర్తిచేయాలని కుమ్రం భీం జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం సిర్పూర్ (టి) మండలంలోని వేంపల్లి గ్రామ పంచాయతీ నందు మన ఊరు మన బడి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. వాటర్ ప్లాంట్ మరియు గ్రామ పంచాయతీ నందు శానిటేషన్ పనులు పర్యవేక్షణ మన ఊరు మన బడి పనులను అంబలి పంపిణి పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్ర:తాలయంను త్వరగా ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ ,సర్పంచ్ లక్ష్మి,డిఎల్‌పిఓ సురేష్‌బాబు, పంచాయతీ సెక్రటరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# పాకాల ఫౌండేషన్ సేవల్లో అంబలి పంపిణీ అభినందనీయం

**- నిర్మల్ ఎస్‌డిపివో లక్కిరెడ్డి జీవన్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :





పాకాల ఫౌండేషన్ చైర్మెన్ పాకాల రాంచందర్ గత ఆరు సంవత్సరాలుగా ప్రజలకు సేవచేయాలనే దృక్పథంతో అంబలి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి పంపిణీ చేయడం చాలా అభినందించదగ్గ విషయమని నిర్మల్ ఎస్‌డిపివో లక్కిడి జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్ సమీపంలో పాకాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎస్‌డిపివో లక్కిరెడ్డి జీవన్‌రెడ్డి సందర్శించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ పాకాల రాంచందర్ తండ్రి పాకాల ముత్తన్న జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో వేసవిలో చల్లదనాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే అంబలి పంపిణీ, చలివేంద్రం ఏర్పాటుచేయడం చాలా గొప్పవిషయమని పేర్కొన్నారు. అంబలిలో మంచి పోషకాలు ఉన్నాయని, దీనిని ప్రజలు సేవించడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అంబలి చాలా రుచికరంగా ఉందని, అంబలితోపాటు అవకాయ కలిపి ఇవ్వడంతో దాని రుచి మరింత పెరిగిందని అన్నారు. అంబలి తయారీ నాణ్యత, పరిశుభ్రతలో ఇంతలా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల తనకు ఎంతో సంతోషం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ సీఐ మల్లేష్, రవి, ఆదిత్య, చరణ్, హర్ష, రాము తదితరులు ఉన్నారు.

# ఆమ్ ఆద్మీపార్టీ నిర్మల్ మైనార్టీ కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ మైనార్టీ నూతన కార్యవర్గంను పార్టీ కార్యాలయంలో శనివారం రోజు ఎన్నుకోవడం జరిగిందని పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గం మైనార్టీ వింగ్ సోఫీ మొహమ్మద్ ఇలియాజ్, నిర్మల్ టౌన్ మైనార్టీ కో ఆర్డినేటర్‌గా ఫైసల్ బిగ్, నిర్మల్ మైనార్టీ జనరల్ సెక్రజరీ సోఫీ మొహమ్మద్ ఇమ్రాన్, కో కోఆర్డినేటర్‌గా సోఫీ మహమ్మద్ వహీద్ షేక్ జైరుద్దిన్, మైనార్టీ టౌన్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా మహమ్మద్ హజార్‌లను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కన్వీనర్‌గా సయ్యద్ హైదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యర్రకమంలో నిర్మల్ టౌన్ కో ఆర్డినేటర్ రవీంధర్, టౌన్ జనరల్ సెక్రటరీ పట్నం సాయి, కో కోఆర్డినేటర్ తబ్రేజ్, ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సోషల్ మీడియాలో మంత్రి కుమారుడు గౌతమ్‌రెడ్డి తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజు తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. గౌతమ్‌రెడ్డి కుటుంబ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు రాజకీయాల్లోకి రావాలని అన్నారు. లేనిపోనివి, ఊహించుకోని సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తే రాబోయే రోజుల్లో బుద్దిచెబుతామని మండిపడ్డారు. తాను బీజేపీలోకి రావడంతో నిర్మల్ జిల్లాలో ప్రజాధరణ పెరిగిందని, బీజేపీలోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయని, దీనిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, వొడిసెల అర్జున్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, కమల్ నయన్, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వొడిసెల అర్జున్, నాయకులు విలాస్, అల్లం భాస్కర్, నరేష్, విజయ్, భరత్, మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ విశ్వకర్మ ఉద్యోగ, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ శిలా విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సుప్రభాత సేవ, గ్రామదేవత పూజలు, యాగశాల ప్రవేశం, గణపతి పూజ నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఊరేగింపు జరిపారు. ఈనెల 22న విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

పెంబి, ప్రభాతవార్త :



పెంబి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంతో పాటు మాక్స్ సొసైటిలో శనివారం వ్యవసాయ, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో రైతులు నకిలీ విత్తనాలబారిన పడి మోసపోకుండా అధికారులు విత్తన డీలర్ల వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ నారాయణ నాయక్ మాట్లాడుతూ అనుమతిలేని పత్తి, వరి, విత్తనాలు విక్రయించవద్దని అన్నారు. ప్రతీ రైతుకు విధిగా రశీదు ఇవ్వాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి ఆసం రవి, ఎస్సై రజినీకాంత్, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ వార్త



## ఎరువుల దుకాణాల తనిఖీ

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని ఎరు వుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులతో కలిసి ఖానాపూర్ సిఐ నారాయణ తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు ఇస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్ప వన్నారు. రికార్డులు అన్ని సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి రవి, ఖానాపూర్ ఎస్సై శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కలిసిన బీజేపీ నేతలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కోర్టులో ఇటీవల పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖానాపూర్ వాస్తవ్యులు కల్వకుంట్ల వినోద్‌రావుని సీనియర్ అడ్వకేట్ వెంకట్ మహేంద్రతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ బీజేపీ నేతలు పొల్సాని అనిల్‌రావు, మదిరె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిపి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఉపాధిహామీ జాబ్‌కార్డు వున్న ప్రతీ ఒక్కరూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎంపీపీ మోహిద్ అన్నారు. శనివారం రోజున ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించారకు. అనంతరం మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులతో అన్నారు. అనంతరం కూలీల మస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోహిద్ వెంట రైతు సమన్వయ సమితఇ గ్రామ అధ్యక్షులు రాయమల్లు, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొనడం జరిగింది.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:




ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంతరావు కోరారు. ఉట్నూర్ మండలంలోని దంతానపల్లి గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండల వైస్ ఎంపీపీ డి. బాలాజీ, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు డి.ప్రభాకర్ పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజకు న్యాయం చేస్తాం

**- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మద్దు**

**- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని - ప్రభాతవార్త



ఆరుగాల కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవటానికి ప్రభుత్వం కల్పించిన మద్దతుధరను రైతులకు అందించటానికి సహకార సంఘం ఆధ్వర్యంలో తాము నిరంతరం కృషిచేస్తున్నామని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ మంథని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా మద్దతుధరను అందిస్తున్నా మన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద తూకంలో ఏలాంటి కోతలు లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. మిల్లర్ల వద్ద నుండి కోతలు పెట్టకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామ న్నారు. ఇటీవల జిల్లాలోని మిల్లర్లు సొసైటీ చైర్మన్లతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని 42చొప్పున తూకం వేయాలని తాలి వేరుచేయకుండా అంతా కలిపి కాంటా వేయాలని సూచించారని అదేవిధంగా మంథని మండలంలో శనివారం నుండి తూకం వేయటం జరుగుతుందన్నారు. అంతకు ముందు కొనుగోలు కేంద్రాల్లో 41చొప్పున తూకం వేయటం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద కాంటా అయిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని అక్కడ మళ్లీ ఏలాంటి కటింగ్‌లు ఉండవన్నారు. ప్రతిపక్షపార్టీ నాయకులు రైతులను ఆయోమయానికి గురిచేసేవిధంగా తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు మిల్లర్లు 3 కిలోల కటింగ్ తీసుకోవటం లేదని ఆయన స్పష్టం చేశారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు తాము నిరంతరం రైతులకు అండగా ఉండేవిధంగా చూస్తున్నామని ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుంటున్నామని ఆయన అన్నారు. లారీ అసోషియేషన్ ద్వార ఏలాంటి సమస్య తలెత్తకుండా లారీలను కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేలా చూస్తున్నామన్నారు. రైతులు ప్రతిపక్ష నాయకుల మాటలను వినవద్దని ఏలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు అయ్యాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 15.3లక్షల రూపాయలతో చేపడుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, మండల మహిళా అధ్యక్షురాలు కలవేన స్వప్న, సర్పంచ్ సత్యం, ఎంపిటిసి కలవేన సాయిక్రిష్ణ, చాట్ల మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, సలేంద్ర రాములు, కుంభం సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కలవేన సతీష్, యూత్ అధ్యక్షుడు కలవేన కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ సమ్మయ్య, సీనియర్ నాయకులు సదయ్య, రాజయ్య, కనకయ్య, శ్రీనివాస్, సుందర్, సతీష, చరణ్, సాయి కుమార్, అజయ్, సుజాత, సరోజన, బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని సుభాష్ నగర్‌లోని 28వ వార్డులో జనరల్ ఫండ్ 8.13లక్షలతో నిర్మిస్తున్న సిసి డ్రైనేజీ పనులను వార్డు కౌన్సెలర్ తూముల సుభాష్‌తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను సమగ్రంగా అభివృద్ధి పరచడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేసి సుందరమైన మున్సిపాలిటీగా పెద్దపల్లిని తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట

**- మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో డిసిఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, దేశంలో మరెక్కడా లేని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన , జడల సురేందర్, కౌన్సెలర్ రమాదేవి శ్రీధర్, బిఆర్‌ఎస్ నాయకులు కుంభం సంతోష్, సలేంద్ర రాములు, బండి సతీష్, గుండు రంగయ్య, కుక్క కనకరాజు, పల్లె మధు, మనోజ్, బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్‌లు అందజేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన 61,24,100 రూపాయల విలువజేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన , జడల సురేందర్, కౌన్సెలర్ రమాదేవి శ్రీధర్, బిఆర్‌ఎస్ నాయకులు కుంభం సంతోష్, సలేంద్ర రాములు, బండి సతీష్, గుండు రంగయ్య, కుక్క కనకరాజు, పల్లె మధు, మనోజ్, బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# బీడుభూములు లేకుండా పంటలకు సాగునీరు అందించాలి

**- ఈఎన్సీలకు విన్నవించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



నియోజవర్గంలోని తూర్పుడివిజన్ ప్రాంతంలోని చెరువులకు మరమ్మతులు చేయించి పంట భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఈఎన్సీలకు మంథని బిఆర్‌ఎస్ ఇంఛార్జీ జడ్పీచైర్మన్ పుట్ట మధు విన్నవించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌదలో ఈఎన్సీలు మురళీధర్‌రావు, వెంకటేశ్వర్లను కలసి పంటలసాగుకు సాగునీరు అందించేవిధంగా చూడాలన్నారు. కాటారంమండలంలోని గూడురు, బస్వాపూర్, వీరాపుర్,ఒడిపిలవంచ చెరువుల మరమ్మత్తులు చేయించి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చెరువులకు మరమ్మత్తులు పూర్తి చేస్తే అనేక ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన మంథని నియోజకవర్గంలో బీడుభూములకు పూర్తిస్తాయిలో సాగునీరుఅందించి సాగులోనికి తీసుకవచ్చి సస్యశ్యామలం చేయాలని దీనికోసం అవసరమైన విధంగా సహకారం అందించాలన్నారు.

## కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల కమీషన్ ఎదుట ధర్నా

**- నాయకుల అరెస్టు బోల్లారం స్టేషన్‌కు తరలింపు**

మంథని - ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తూ తరుగుపేరుతో రైతులను దోపీడీకి గురిచేస్తున్నారని ఆదోపిస్తూ శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషన్ కార్యాయలం వద్ద కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో ధర్నా చేయగా పోలీసులు రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జాతీయ వైస్ చైర్మన్ కొదండరెడ్డి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులకు అరెస్టు చేసి బొల్లారం స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను విన్నవించటానికి వెలితే కమీషన్ కనీసం తమకు కలిసే అవకాశం ఇవ్వలేదని అదేవిధంగా కమీషన్‌కార్యాలయం ఎదుట భైఠాయించగా పోలీసులు తమను అక్రమంగా అరెస్టు చేశారని వారు తెలిపారు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము నిరంతరం పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ ధర్నాలో మంథని ప్రాంతానికి చెందిన భండారి ప్రసాద్, మబ్బు తిరుపతి, పరశవేన మోహన్ యాదవ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ల ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము అభిలాష్ తెలిపారు. క్విజ్‌కు సంబంధించిన పోస్టర్లను శనివారం పెద్దపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా అమ్మాయిలకు ఛార్జింగ్ స్కూటీ, అబ్బాయిలకు ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతిగా స్మార్ట్ ఫోన్, తృత్రీయ బహుమతిగా ట్యాబ్‌లను ప్రదానం చేయడం జరుగుతుందని, క్విజ్‌లో పాల్గొనే వారు లింక్ మెసేజ్ కోసం 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, అందులో వివరాలు నమోదు చేసి, 0085 రెఫరల్ కోడ్‌ను నమోదు చేయాలని, జూన్ 2న పరీక్ష ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, అనిల్, ప్రశార్, విజయ్, మణికంఠ, సాయి చరణ్, రాహుల్, అరవింద్, హరీష్ తదితరులున్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నెల్లికుదురు, మే 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్నటువంటి 23వేల మంది విఆర్ఏలను రెగ్యులర్ చేస్తామని క్యాబినేట్‌లో సిఎం కేసిఆర్ ప్రకటించడం పట్ల శనివారం మండల కేంద్రంలో విఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు బాస్కర్‌తో పాటు పలువురు విఆర్ఏలు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో యూనిసెఫ్ విజ్ఞాన్ ఆశ్రమ్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఆటల్ టింకరింగ్ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమ్మర్ క్యాంపు ఈనెల 17 నుండి 20 వరకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలురతో నిర్వహించబడి నేటితో ముగిసిందన్నారు. ఈ నాలుగు రోజుల శిక్షణ శిబిరం 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బేసిక్స్ ఎలక్ట్రానిక్స్ అడ్వాన్స్ ఎలక్ట్రానిక్స్ లపై అవగాహన పెంచుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు అధునాతన సాంకేతిక పరిజ్ఞానమును అందిస్తున్నాయని పేర్కొనానరు. విద్యార్థులు ఈ జ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకొని తమచుట్టూ ఉన్న సమస్యలకు పరిష్కార పద్ధతిని పెంపొందించేలా కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, విజ్ఞాన్ ఆశ్రమ్ ప్రతినిధులు పురుషోత్తమ, యూనిసెఫ్ ప్రతినిధి బృందం, విజ్ఞాన్ ఆశ్రమ్ ప్రతినిధి కిషోర్ గైక్వాడ్లు, ల్యాబ్ ఇంచార్జి వి.లక్ష్మణ్, ఉపాధ్యాయులు దీపక్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ఫ సోషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని ఎన్‌జీఓఎస్ గ్రామపంచాయతీ పరిధిలో గల దరిగాం గ్రామంలో శనివారం స్వర్ఫ సోషల్ ఫౌండేషన్, సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించడమే ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ రవి కిరణ్ చైతన్య, పేపర్ మిల్లు వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు ప్రతినిధి తుమ్మ రమేష్, గ్రామ సర్పంచ్ టేకం భీంబాయి, డాక్టర్ రవి కిరణ్, చైతన్య, పేపర్ మిల్లు హాస్పిటల్ సిబ్బంది జయసింగ్, సిబ్బంది సుజాత, తన్నీరు విజయ్, ఆశా వర్కర్లు దేవి, దుర్పత బాయి, గ్రామ



ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లం పానకం ధ్వంసం

**కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మోసం గ్రామ శివారులో



గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మోసం గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు సిబ్బందితో



సోదాలు నిర్వహించగా గ్రామ శివారులోని గుబురు పొదలలో అక్రమంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న 5 వేల లీటర్ల బెల్లం పానకం, సామాగ్రి లభించగా 5 వేల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, సరఫరా చేసినా, అమ్మినా అట్టి వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సోదాల్లో ఏఎస్ఐ హీరామన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ నయీమ్, హోంగార్డ్ లింగన్నలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టిన ఎమ్మెల్యే

**జైనూర్, ప్రభాతవార్త :**

ఆదివాసీలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే దండారి, పెర్సపెన్ ఉత్సవాల కోసం భక్తుల సౌకర్యార్థం షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యేకు నాయకులు ప్రజలు కోరగా ఎమ్మెల్యే ఇచ్చిన మాటను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు నిలబెట్టుకున్నారని పోచంలొద్ది సర్పంచ్ మెస్రం సర్జ శంకర్ అన్నారు. పోచంలొద్దిలో షెడ్



నిర్మాణానికి రూ. 3 లక్షలు సిడిపి ద్వారా నిధులు మంజూరు చేయడంతో శనివారం సర్పంచ్ ఆత్రం సార్జ శంకర్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. పోచంలొద్దితో పాటు దేవుగూడ గ్రామాల ప్రజల వినతిమేరకు ఎమ్మెఏల్య ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు మంజూరు చేసినందుకు సర్పంచ్ సర్జ శంకర్ ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంపత్ రావు, మాజీ సర్పంచ్ మడావి మనోహర్, బీఆర్ఎస్ యువ నాయకులు మెస్రం అంబాజీరావు, గ్రామ పెద్దలు నర్సింగ్, మెస్రం దౌలత్‌రావు, మెస్రం షేకు, తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు బండారి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట గత 33 రోజులుగా వీఓఏలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్నటువంటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పది లక్షలు సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కారం చేసేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కూశనరాజన్న, రాజేందర్, రమా, సునిత, వినోద్, గణేష్, కల్పన శ్రీలత, అర్చన, తదితరులు పాల్గొన్నారు .




# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## సిర్పూర్ మండల బీఎస్పి పార్టీ నూతన కమిటి ఎన్నిక

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని శనివారం రోజున ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో పత్రిక విలేకరులు సమావేశంలో బీఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్ అధ్యక్షతన మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడుగా బుపెల్లి ప్రసాద్, ఉపాధ్యాక్షులుగా రజనీకాంత్, భరత్, మండల కార్యదర్శులుగా రాజశేఖర్, హన్మంతు, రవీందర్, రాంచెందర్, మైనార్టీ మండల అధ్యక్షులుగా పర్వేజ్ అహ్మద్ ఎన్నుకున్నారు.

## గౌతమ బుద్ధుడి విగ్రహ ఆవిష్కరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో గౌతమ బుద్ధుడు విగ్రహం జూన్ 4వ తేదీన విగ్రహావిష్కరణ పనులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. విగ్రహం చుట్టు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మండల కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్ తోట మహేష్, ఇఫాత్ హుస్సేన్, బొమ్మన శ్రీనివాస్, అఖిల్ మొయిజ్, తదితరులు పాల్గొన్నారు.

## 2000 రూపాయల నోట్లు బ్యాంకు వద్ద డిపాజిట్ చేయవచ్చు

### ... ఎస్‌బీఐ మేనేజర్ అశోక్

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకులో మే 23వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 2000 రూపాయల నోట్లు బ్యాంకుల వద్ద డిపాజిట్ చేయవచ్చు అని ఎస్‌బిఐ మేనేజర్ అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఒకరోజు ఒక వ్యక్తి రోజుకు రూ. 20 వేల రూపాయల వరకు ఎక్స్ఛేంజ్ చేయవచ్చు దీనికి ఐడి ప్రూఫ్ ఆధార్, పాన్ కార్డు తీసుకొని రావాలని ఒక వ్యక్తి రోజుకు డిపాజిట్ ఎంత అయినా చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా పది రూపాయల బిల్లలు మార్కెట్‌లో తీసుకోవడం లేదని పది రూపాయల బిల్లలు ఆర్‌బిఐ బ్యాన్ చేయలేదని కేవలం 2000 రూపాయల నోట్లు మాత్రమే ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించిందని 10 రూపాయల బిల్లలు బ్యాంకులో అదుబాటులో ఉన్నాయని వాటిని తీసుకోవడం లాంటివి చేయాలని 10 రూపాయల బిల్లలు బ్యాన్ చేయలేదని ప్రజల్లో ఒక అపోహాలు ఉన్నాయని 10 రూపాయల బిల్లలు మార్కెట్‌లో వ్యాపారస్థులు తీసుకోవాలని వారు కోరారు.

## 22న జిల్లా కేజీబీవి,యుఆర్ఎస్ ధర్నాను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

కేజీబివి, యుఆర్ఎస్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు కొమురం భీం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మే 22 ఉదయం 9 గంటలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వైద్య శాంతి కుమారి, సోయం ఇందురావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు సాధించుకున్న హక్కులు సైతం పోరాటాల ద్వారా సాధించుకున్నామని గుర్తు చేశారు. జిల్లాలోని కేజీబివి/యుఆర్ఎస్ టీచింగ్, నాట్ టీచింగ్ స్టాప్ అందరూ సకాలంలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతులతో ఆడుకోవడం సరైనది కాదు

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

**- కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: రైతన్నలు కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం కొనడానికి కొర్రీలు పెడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ధ్వజమెత్తారు.





శనివారం స్థానిక రైతులతో కలిసి కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్నలకు రేటు పలుకుతుందని, పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న నమ్మకంతో కష్టపడి ఎకరాకు 20 నుంచి 25 క్వింటాళ్ల చొప్పున దిగుబడితో పండించారు. కానీ ప్రభుత్వం ఎకరాకు ఐదు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుందని ప్రకటించడంతో రైతులు నివ్వెరపోయారు. పంటలు పండించడానికి కష్టపడాలి అమ్ముకోవడానికి కష్టపడాలి రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఒకరి ముందు మోకరిల్లాల్సిన పరిస్థితి ఈ కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. వెంటనే రైతులకు న్యాయం చేకూర్చేలా వారు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మరో పక్షం రోజుల్లో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్నాయి. రైతుల దగ్గర పెట్టుబడి కోసం రూపాయి లేకుండా ఉందని, ఈ పంటను అమ్మితే గాని వారికి పెట్టుబడికి డబ్బులు వస్తాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల ప్రవీణ్, జోగు రవి, విఠల్, ఆదినాత్, లోక ప్రవీణ్‌రెడ్డి, రాందాస్, దినేష్ మటోలియా, రమేశ్, రాజు, రాకేష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్**

ఉట్నూర్, ప్రభాతవార్త: మండలంలోని దంతన్‌పల్లి గ్రామ పంచాయతీలో శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జుపటేల్ పర్యటించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం వంద రోజుల ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టించి పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు ఉపాధి హామీపై స్పందించాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉపాధి కూలీలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూట రాజేశ్వర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతన జైవంత్‌రావు,



యూత్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ మొబిన్ పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**- యూత్ సభ్యులకు క్రీడా సామాగ్రి పంపిణీ**

బేల,ప్రభాతవార్త: మండలంలోని మనియార్‌పూర్ గ్రామంలో యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డ జన్మదిన వేడుకలను గ్రామ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సామ రూపేష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మనియార్ పూర్ గ్రామానికి చెందిన భజరంగ్ యూత్ సభ్యులకు క్రికెట్ కిట్, బ్యాట్మెంటన్ కిట్, వాలీబాల్ కిట్, ఆటవస్తువులను అందజేయడం పట్ల యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జన్మదిన పురస్కరించుకొని యూత్ సభ్యులు కేక్ కట్ చేసి సామ రూపేష్‌రెడ్డికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో ఉన్న యువతకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈకారన్యక్రమంలో బేల మండల మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే, బేల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు విఠల్, ఐఎన్‌టీయూసీ బేల మండల అధ్యక్షుడు ఎండి అఖిల్, బేల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మడావి చంద్రకాంత్, మాజీ సర్పంచ్ రూప్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంభీర్ ఠాక్రే, సూర్య బాన్, నరేందర్, మున్నా పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శనివారం కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణలక్ష్మీ చెక్కులు 16, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనులను బీఆర్ఎస్ పార్టీ చేస్తుందన్నారు. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మీ, రైతుబంధు, దళితబంధు ఇస్తుందన్నారు. అంతేకాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇళ్ల స్థలాలను త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగనివ్వరని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, నేరడిగొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శివారెడ్డి, ఎంఆర్ఓ పవన్‌చంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు

**- ఎంపీపీ పంద్రా జైవంతరావు**

ఉట్నూర్, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు జరుగుతుందని ఎంపీపీ జీవన్‌రావు, జడ్పీటీసీ చారులత రాథోడ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఉట్నూర్ మండలంలోని బీర్సాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండల వైస్ ఎంపీపీ డి బాలాజీ, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# చోరికి గురైన ఫోన్‌ను అందజేసిన ఎస్సై

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మధుర నగర్ కాలనీకి చెందిన భగవాన్ సింగ్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ చోరికి గురవ్వడంతో రెండు రోజుల క్రితం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్సై సాయన్న కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన సీఈఐఆర్ అనే పోర్టల్‌లో ఫోన్‌కు సంబంధించిన వివరాలను నమోదు చేసి విచారణ జరిపి లోకేషన్ ద్వారా మొబైల్‌ను కనుక్కొని స్వాధీనం చేసుకొని, ఆయనకి అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, సోలంకి సాయికిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సుధారాణి**

ఉట్నూర్, ప్రభాతవార్త:



2022-23 సంవత్సరానికి యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సుధారాని అన్నారు. శనివారం ఉట్నూర్ మండలంలోని దంతన్‌పల్లి, శాంతినగర్, బీర్సాయిపేట్ గ్రామాలలో ఆయా సర్పంచుల, ఎంపీపీ, జడ్పీటీసీ, ఐకేసీ సిబ్బందితో కలిసి ఆమె కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సీజన్ యాసంగి రైతులకు మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి రూ.2060, సాధారణ రకం రూ.2040 కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఐకేసీ సిబ్బంది పాల్గొన్నారు.

# జైనథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి

జైనథ్, ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జన ఆరోగ్య సమితి కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జైనథ్ తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీఓ గజానంద్‌రావు, గ్రామ సర్పంచ్ డి దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్ పాల్గొన్నారు. అంతకు ముందు ఎంపీపీ మాట్లాడారు. ప్రజలకు ఆరోగ్య గురించి పలు సూచనలు చేయడం జరిగింది. జైనథ్ వైద్యాధికారి డాక్టర్ నయనతా, గిమ్మ వైద్యాధికారి డాక్టర్ సుచల అధ్యక్షత వహించారు.

# కరెంటోళ్లు.. కనికరించరా..!

- -పొలంలో కూలిన కరెంట్ స్తంభం,ట్రాన్స్‌ఫార్మర్
- -ఇరువై రోజులైనా ఆటువైపు కన్నెత్తి చూడని అధికారులు
- -మరమ్మతులు చేయాలని వేడుకుంటున్న రైతులు
- -దుక్కిదున్నే సమయమైనా పట్టించుకోని అధికారులు

కోనరావుపేట,ప్రభాతవార్త

కేంద్రం సమీపంలో గల పంట పొలాల్లో కూలిన స్తంభం,ట్రాన్స్ ఫార్మర్ ఉండ డంతో వంటల సాగు చేసేదెలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ శివారులోని వరి ధాన్యం కొనుగోలు ఆరోపించారు. వ్యవసా యానికి పూర్తి సహకారం అందిస్తామంటున్న సెస్ అధికారులు, ఇరువై రోజులుగా కూలిన కరెంట్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతులు చేసేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని రైతు బండ సత్తయ్య ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అతని పొలంతో పాటుగా మిగితా వారి పొలాలకు సైతం కరెంట్ సరఫరా నిలిచిపోయిందనీ, మరి కొద్ది





ఇరువై రోజుల క్రితం కూలిన కరెంట్ స్తంభం,ట్రాన్స్ ఫార్మర్‌లకు మరమ్మతులు చేసేందుకు కరెంటోళ్లు కనికరించడం లేదు. పలుమార్లు కరెంట్ అధికారులను వేడుకున్న ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు. దుక్కి దున్నే సమయం దగ్గర పడ్డా, పొలంలోనే కరెంట్ కరెంట్ స్తంభం,ట్రాన్స్‌ఫార్మర్‌లు మరమ్మతులకు నోచుకోవడం లేదు. కొద్ది రోజుల క్రితం ఈదురు గాలులకు కూలిపోయిన కరెంట్ స్తంభం, ట్రాన్స్ ఫార్మర్‌లకు మరమ్మ తులు చేసి, వ్యవసాయానికి కరెంట్ ఇవ్వాలని బాధిత రైతులు అధికారులను వేడుకున్న పట్టించుకోవడం లేదని రోజుల్లోనే ఖరీఫ్ సాగు చేసేందుకు పనులు ప్రారంభించలేమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి, వెంటనే మరమ్మతులు చేయాలని లేనిపక్షంలో సెస్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని రైతులు హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



వీఆర్ఏలను క్రమబద్దీకరణ చేస్తున్నట్లు మంత్రి వర్గ సమావేశంలో ప్రకటించడంతో తంగళపల్లి మండల వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు శనివారం రోజు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణం పట్ల వీఆర్ఏల కుటుంబాలకు లబ్ది చేకూరనుందని పేర్కొన్నారు. సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు వీఆర్ఏల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిలివేరి ప్రవీణ్ కుమార్, రాధా శంకర్, కోడూరు ఆంజనేయులు, మేకల భిక్షపతి, దేవరాజ్, చంద్రకళ, సరిత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డకు పుస్తె, మట్టెలు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలం లోని ఇందిరమ్మ కాలనీలో గాజుల జ్యోతి-యాదగిరిల కూతురు వివాహానికి లగిశెట్టి శ్రీనివాస్ శనివారం పుస్తె, మట్టెలు అంద జేశారు. ఈ సందర్భంగా నిరుపేద యువతి వివాహానికి సాయం అందించిన లగిశెట్టి శ్రీనివాస్‌కు వధువు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చోటు, ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చందుర్తి ఎస్ఐకి ప్రశంస పత్రం

చందుర్తి, ప్రభాతవార్త :




విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్‌కు రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంకితభావంతో విధులు నిర్వహించగా జిల్లా పోలీసు నేర సమీక్షా సమావేశంలో ఎస్ఐ రమేష్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐని చందుర్తి పోలీసు సిబ్బంది అభినందించారు.

## ఘనంగా సీతారామచంద్రుల కళ్యాణం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తుల సహకారంతో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, నాయకులు నగేష్, లింగాల మల్లయ్య, మార్త సత్తయ్య, ఎద్ల కిషన్, వెంకటేశం, పిట్టల భూమేష్ తదితరులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

-మండల వ్యవసాయ అధికారి రజిత

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



ఇల్లందకుంట మండల కేంద్రంలో వానా కాలం సీజన్‌కు సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి రజిత విత్తన డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని డీలర్లందరికి శనివారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందుల విక్రయాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే సదరు డీలర్‌లు విక్రయించేటప్పుడు విత్తన రశీదును రైతులకు అందించాలన్నారు. అంతేకాకుండా విత్తన నిల్వలకు సంబంధించిన స్టాక్‌బోర్డును తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ టి.మాధవి, ఎస్ఐ తోట తిరుపతి, గిరిదవర్ రవి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళల ఓటరు గుర్తింపు కార్డులను రద్దు పరచాలి

-కరీంనగర్ జిల్లా సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం పద్మ

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

వివాహిత మహిళల ఓటరు గుర్తింపు కార్డులను రద్దు పరచాలని కరీంనగర్ జిల్లా సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం పద్మ మండల తహసీల్దార్‌ను కోరారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో బీఎల్‌ఓలు నాలుగు రోజులుగా శ్రమించి గ్రామంలోని ఓటరు లిస్ట్ జాబితాను సిద్ధం చేశారని, తమ గ్రామంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నారని, అందులో వివాహిత మహిళా ఓటర్లు(42), మరణించిన వారు(12) మంది ఉన్నారని తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఓటరు జాబితా నుండి మరణించిన, వివాహిత మహిళల ఓటరు గుర్తింపు కార్డులను రద్దు పరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## వడదెబ్బనా...అనారోగ్యమా?

- రామన్నపేటలో విద్యార్థి మృతి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున దుమ్ము అక్షర పూలే(17) అనే విద్యార్థిని మృతిచెందింది. అక్షర పూలే ఇటీవలే ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. పూలే కొంత అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తల్లి శ్యామలతో శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంట్లో రేకుల షెడ్డులో ఉండగా వడదెబ్బ తాకినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా అక్షర పూలే ఫిట్స్‌తో మృతిచెందినట్లు మరికొందరు తెలిపారు. వడదెబ్బతో మృతిచెందినట్లు గ్రామంలో ప్రచారం జరగగా అధికారులు శవాన్ని పోస్టుమార్టంకు తరలించాలని కోరగా కుటుంబ సభ్యులు పోస్టుమార్టంకు తరలించకుండా అక్షర పూలే అంత్యక్రియలు నిర్వహించారు. ఏదేమైనా అక్షర పూలే మృతి అనారోగ్యమా లేక వడదెబ్బనా అనే సందిగ్ధం నెలకొంది.

## మీసేవా కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం జోగాపూర్, మల్యాల గ్రామాల్లో మీసేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చందుర్తి తహసీల్దార్ మహమ్మద్ మజీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైనవారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు

# అన్ని గ్రామాల తర్వాతే సొంత గ్రామం అభివృద్ధి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగరామన్న**



జైనథ్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తర్వాతే తన సొంత గ్రామమైన దీపాయిగూడలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో 20లక్షల రూపాయిలతో నిర్మించే బస్సు షెల్టర్, 15లక్షల రూపాయలతో నిర్మించే రీడింగ్ రూమ్ నిర్మాణ పనులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శనివారం భూమి పూజ చేశారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పుచప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడారు. ముందుగా తన గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే సొంత గ్రామాన్నే అభివృద్ధి చేసుకుంటున్నారని అపవాదు రాకుండా నియోజక వర్గంలోని మిగితా గ్రామాల్లో అభివృద్ధి తర్వాతే తమ గ్రామంలో ఒక్కొక్కటిగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని తెలి పారు. ఇప్పటికే గ్రామంలో సవారి బంగ్లా నిర్మా ణం జరగగా, రామ్ మందిరం కోసం రూ.50లక్షల రూపాయలు మంజూరు చేసుకోవడం జరిగిందని, అవసరమైతే తన ఎమ్మెల్యే ఫండ్ నుంచి మరో రూ.50లక్షలు రూపాయలు వెచ్చించి ఆలయాన్ని నిర్మాణాన్ని పూర్తి చేస్తా మని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ ంలో యువజన సంఘ భవ నంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్, రైతులకు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు పానది రోడ్డు తదితర వాటిని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకా ర్యక్రమంలో జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, ఆదిలాబాద్ గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, గ్రామ సర్పంచ్ బొల్లి గంగన్న, ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, తహసీల్దార్ రాఘ వేంద్రరావు, ఎంపీడీఓల గజానన్‌రావుతో పాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో వీఓఏల శాంతియుత పోరాటం



ఖానాపూర్, ప్రభాతవార్త :

గత 32 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న వీవోఏలు ఖానాపూర్‌లో శనివారం రోజున శాంతి యుత ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ వారి నాయకులు మద్దతు పలికారు. మానవ హారం నిర్వహిస్తున్న వీవోఏల వద్దకు ఖానాపూర్ పట్టణ ఎస్సై శంకర్ వచ్చి మందలించడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తదుపరి ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వోకు వినతిపత్రాన్ని అందించారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తాం...**

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఐకెపి వీవోఏల సమ్మెలో భాగంగా ఖానాపూర్‌లో సమ్మె 32వ రజుకు చేరుకున్న సందర్భంగా ఐకెపి వీవోఏలు ర్యాలీ, మానవహారం 30 నిమిషాల పాటు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వారి నినాదాలతో హోరెత్తించారు. మా సమస్యలు తీరేంత వరకు వెనకడుగు వేయ బోమని వీవోఏలు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమపై కనికరం చూపి, కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకో వాల్సి ందిగా కోరారు. సీఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా రానున్న రోజుల్లో ప్రగతిభవన్‌ను సైతం ముట్టడించే కార్యక్రమాన్ని చేపట్టడానికి సిద్దంగా ఉన్నామని, అందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18000 మంది ఐకెపి వీవోఏలు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం వీఆర్ఏలను ఎలా అయితే రెగ్యులర్ చేసి వారికి భరోసా కల్పించారో, ఆ దిశగా ఐకెపి వీవోఏలను సైతం రెగ్యులరైజ్ చేసే దిశగా, కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్య క్షురాలు పి.లావణ్య, ఉపా ధ్యక్షురాలు బి.స్వప్న, లావణ్య, డివిజన్ కార్య దర్శి బి.రవీంథర్, డివిజన్ సహాయ కార్యదర్శి స్రవంతి, నరేష్, కోశాధికారి సురేష్, మండల నాయకులు ముత్తన్న, అశోక్ స్వామి, పల్లవి, విజయ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నూతన చేపలమార్కెట్ భవనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన చేపల మార్కెట్ భవనాన్ని శనివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ సంబంధిత అధికారులు, గంగపుత్ర సంఘాల సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో రూ.65 లక్షల నిధులతో నిర్మాణం చేసుకుని మంత్రిచే ప్రారంభించడం జరిగిందన్నారు. చేపలు విక్రయించేవారికి అనుగుణంగా ప్లాట్‌పామ్స్ సిద్దం చేశారని తెలిపారు. చేపలు విక్రయించే వారికి కొనడానికి వచ్చే ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని హంగులతో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఫ్యాన్స్, లైటింగ్, నీరు తదితర వసతులు కల్పించడం జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న చేపల మార్కెట్ నూతన భవనంలో ప్రజలకు అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ ఆవరణలో అద్భుతమైన చేపల విక్రయానికి సంబంధించిన వాల్ పేయింటింగ్స్, పచ్చదనం పార్కింగ్, వంటివి ఉన్నాయన్నారు. మున్సిపల్ చైర్మెన్ వెంట కమీషనర్ సివిఎన్ రాజు, టిపిఓ సుమలత, సానిటరి ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, స్థానిక కౌన్సిలర్ రఫీ, భూపతి తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పరిశీలించిన అదనపు కలెక్టర్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



రాబోయే వర్షా కాలానికి సన్నాహకంగా, అన్ని పట్టణ స్థానిక సంస్థల (యుఎల్‌బి)లలో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు కమీషనర్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కాగజ్‌నగర్ మున్సిపల్ కమీషనర్ ఎస్. అంజయ్యతో కలిసి వారనఉడ నెం. 8, ద్వారకానగర్‌లో పారిశుధ్య పనులకు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనదపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ డ్రైవ్ సమయంలో యుఎల్‌బిలు 100శాతం ఇంటింటికి చెత్త సేకరణ, మూలాల విభజన మరియు తక్షణ రవాణా మరియు అన్ని వ్యర్థాల సరైన చికిత్సను నిర్ధానించాలని ఆదేశించారు. అదనంగా, శిథిలాలను క్లీయర్ చేయాలని, రోడ్డు పక్కన వృక్ష సంపదను కత్తిరించాలని మరియు మున్సిపాలిటిలలో పెద్ద మరియు చిన్న కాలువలలో పూడిక తీయాలని సూచించారు. అన్ని చికెన్, మటన్ మరియు ఫిష్ సెంటర్లలో సరైన నిర్వహణ మరియు వ్యర్థాల తొలగింపు విధానాలను అనుసరించాలని సూచించారు. స్థానిక డీఆర్సి షెడ్డును ఆమె పరిశీలించారు. అనంతరం లైబ్రరిని పరిశీలించి దానిని పూర్తిగా రినోవేషన్ చేయించాలని ఆదేశించారు నాలీల పూడిక తీతకు పదిహేను మందిని అదనంగా నియమించినట్లు కమీషనర్ ఎస్ అంజయ్య తెలిపారు. సానిటరి ఇన్స్పెక్టర్ బంగారి శ్రీనివాస్, క్రాంతి పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

**-పెరుగన్నం పంపిణీ కేంద్రం ప్రారంభం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సమాజ హితాన్ని కోరుతూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణమఠం వద్ద స్వాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెరుగన్నం పంపిణీ కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారితో పాటు స్థానిక ప్రజల సౌకర్యార్థం స్వాస్ ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీని ప్రారంభించగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి పెరుగన్నం పంపిణీని చేశారు. అక్కడే ఎమ్మెల్యే పెరుగన్నం తిని ఉపశమనం పొందారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడారు. వేసవిలో తీవ్రమైన ఎండలు ఉన్న సమయంలో ప్రజలకు అండగాద నిలిచేలా వివిధ స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ, గ్రంథాలయ చైర్మన్లు ఆడ్డి భోజారెడ్డి, రౌత్ మనోహర్, స్వాస్ అధ్యక్షులు కారింగుల ప్రణయ్, మఠాధిపతి శ్రీయోగానంద సరస్వతీ గంగారెడ్డి, ఆరె నరేష్, కృష్ణ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు


నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నకిలీ, నిషేధిత విత్తనాలు, మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ఏఈవో హెచ్చరించారు. శని వారం భైంసా మండలం కుంసర, వాలేగాం గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి పొందిన విత్తన, ఎరువుల దుకాణాలను పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. రికార్డులు, స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పత్తి, కంది సాగు రైతులు ఏఈవోల, ఏఈవోల సలహాలను పాటించాలన్నారు. రైతులు ఖరీదు చేసిన ప్రతీదానికి రశీదు ఇవ్వాలని దుకాణాదారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో గ్రామీణ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణ సహాయం అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని ఇద్దరు బాధితులకు అత్యవసర వైద్య ఖర్చుల కోసం మూడు లక్షల 25 వేల ఎల్ఓసీ లను ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అంద జేశారు. కుభీర్ మండల కేంద్రానికి చెందిన నర్సు బాయి భర్త లింగన్న, భైంసా పట్టణం గుజిరి గల్లికి చెందిన భూ సాని దివ్య తండ్రి బ్రిజ్‌రాజ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నర్సాబాయికి ఒక లక్ష 25 వేల రూపాయలు, భైంసా పట్టణానికి చెందిని భూసాని దివ్యకు రూ.2 లక్షలు సీఎం సహాయనిధి నుంచి తక్షణ సహాయంగా మంజూరు చేయించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఎల్ఓసీలను సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.